ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 22 జూన్, 2024 | పేజీలు : 04

# మెదక్ జిల్లా కలెక్టర్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల గురించి,విద్యార్థులను చైతన్యం పరిచేందుకు బడిబాట పాటను వ్రాసినందుకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రోత్సహించినందుకు మెదక్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజగోపాల్, సంగయ్య, శ్రీనివాస్, సుంకరి కృష్ణ, పద్మారావు వెంకటరామరెడ్డి, చల్లా లక్ష్మణ్, పోచయ్య తదితరులు ఉన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి ప్రాతినిధ్యం కల్పించండి



## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అజయ్ సారధి రెడ్డి పిలుపు

**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి :** శుక్రవారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ మండల సమితి సమావేశం మండల సహాయ కార్యదర్శి భానోతు లింగ్య నాయక్ అధ్యక్షతన వీరభవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మహబూబాబాద్ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రాబోవు సర్పంచ్, ఎండిపిసి ఎన్నికల్లో ప్రజల కోసం అనునిత్యం పోరాడే సిపిఐ ప్రతినిధులను గెలిపించాలని బి అజయ్ సారధి రెడ్డి ప్రజలను కోరారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నా ప్రజల కోసం ఉద్యమిస్తారని చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యలపై గళం ఎత్తుతారని అన్నారు. చట్టసభల్లో ప్రజలు సిపిఐ ప్రతినిధులను ఎన్నుకుంటే ప్రజలు ఎదుర్కొనే సమస్యలు స్థానిక గ్రామాల్లో మండలాల్లో ఉన్న సమస్యలను ఆయా చట్టసభల్లో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని పిలుపునిచ్చారు. మరో కొద్ది రోజుల్లో రానున్న సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలో సిపిఐ ప్రతినిధులను గెలిపించి చట్టసభలకు పంపించాలని తద్వారా ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించి స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రజల కోసం పదవులు ఉన్నా లేకున్నా సిపిఐ అనునిత్యం తమ పోరాటం ఈ ప్రాంతంలో కొనసాగిస్తామని బి.అజయ్ సారధి రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్, సహాయ కార్యదర్శి బానోతు లింగ్య నాయక్, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న, కొమ్ము నారాయణ, తండ సతీష్, తేజవత్ శ్రీనివాస్ వెంకన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి లు డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు, అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్లే నీట్ పేపర్ లిక్కైందని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ కావడం వల్ల 24 లక్షల మంది విద్యార్థు లకు నష్టం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం బాధాకరమని ప్రశ్నించారు. యుజిసి చైర్మన్ జగదీష్ కుమార్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్యం వల్లే నీట్ పేపర్ లీకేజ్ అయిందని వెంటనే వారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాతారావు, సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ నవీన్ గుప్తా, గంగాధర్, అశోక్ గౌడ్, సుదర్శన్ గౌడ్, అశోక్, సురేష్, సుజాత, శ్రీనివాస గౌడ్, రామా గౌడ్, ఎద్దు మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గుప్తా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాభ్యాసం విద్యార్థి దశ నుంచే

# అంతర్భాగంగా చేసుకోవాలి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ఈ ఏడాది యోగా దినోత్సవం థీమ్ యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సోసైటీ వ్యక్తిగత సామాజిక శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో దాని ద్వంద పాత్ర వి శిష్టత తెలుపుతొంది. నెహ్రూ యువ కేంద్రం సి ద్దిపేట యువజన వ్యవహారాల ,క్రీడల మంత్రిత్వశాఖ ,సమగ్ర శిక్షా ( విద్యాశాఖ) సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగుస్థాయి భాగస్వామ్యాన్ని యోగా వ్యాప్తిని ప్రోత్సహిస్తుందని యోగా అనేది ఒక ఆరోగ్యకరమైన జీ వనశైలి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదిన ప్రపంచ దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ప్ర కటించిందని కార్యక్రమ ముఖ్య అతిథి ఎన్ఎన్‌సి బాటాలియన్ బలిందరు సింగ్ అధికారి తెలిపారు. యోగా ప్రపంచాన్ని ఏకం చేసింద న్న ప్రదాని మోడి ఈ శతాబ్దంలో యోగా ప్ర పంచాన్ని ఏకం చేసిందని మనం గ్రహించామ ని భారత ప్రదాని నరేంద్ర మోడీ చెప్పారు. ప్రా చీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతిగా యోగాను ప్రతి ఒక్కరు సాదన చేయాలని అయన పేర్కొన్నారు. క్ర మం తప్పకుండా యోగ సాదన చేస్తే ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని అనుభవించవచ్చునని ఫీజికల్ డైరెక్టర్ అశ్విని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్‌సి కాడెట్స్ తారా కాలేజ్ ప్యాకల్టీ పాల్గొన్నారు.

# విశ్రాంతి లేకుండా డ్యూటీలు వేస్తున్న ఆర్‌టిసి అధికారులు



## మెదక్ డిపో ముందు ఆర్టీసీ డ్రైవర్ల ఆందోళన

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ఆర్టీసీ కార్మికులు పని ఒత్తిడి పై ఆందోళనకు దిగారు.విశ్రాంతి లేని పని వల్ల అనారోగ్యం బారిన పడిన కనికరం లేకుండా ఆర్టీసీ అధికారులు పని చేయిస్తున్నారని ఆగ్రహించిన కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టిన ఘటన మెదక్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం నెలకొంది. ఆర్టీసీ డ్రైవర్ల పై మెదక్ డిపో మేనేజర్ సుధ, సీఐ వేధింపులకు గురిచేస్తున్నారని ఛార్జ్ ఇప్పిస్తున్నారని ఆరోపిస్తూ మెదక్ డిపో ముందు 60 మంది డ్రైవర్లు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ టిమ్స్ డ్యూటీ చేయాలని నెల రోజుల నుంచి డిపో మేనేజర్, సీఐ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని వారం ముందు డిపో మేనేజర్ కు నోటిస్ అందజేశామని తెలిపారు. ఇంటి దగ్గర 10 గంటలు కూడా ఉండలేకపోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. హోటల్లో భోజనం చేసి డిపోలో పడుకుని డ్యూటీ చేస్తున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంతి లేకుండా డ్యూటీ చేయడంతో 10 మంది డ్రైవర్లు అనారోగ్యం పాలై హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒక ట్రిప్పు జేబీఎస్ వెళ్లి వస్తే డ్యూటీ అయిపోతుండేదని ఇప్పుడు అదనంగా ఒక ట్రిప్పు జేబీఎస్ పెట్టి నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని భార్య పిల్లలను చూసుకో లేకపోతున్నమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి దగ్గర డెడ్ బాడీ ఉంటే కూడా సెలవులు దొరకని పరిస్థితి ఉందని మండిపడ్డారు. డ్రైవర్ ట్రిమ్ డ్యూటీ చేయకపోతే డ్యూటీలు కూడా కేటాయించక పోవడంతో చాలా సార్లు డ్రైవర్లు వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ఆర్టీసీ డిప్యూటీ అర్ ఏం దైవ దినం వివరణ కోరగా అధిక పనిభారం లాంటిది ఎక్కడ ఉండదని, వారికి ట్రిమ్ డ్యూటీ ల అంటే ఇక్కడ వారికి కేటాయించడం జరుగుతుందనీ అన్నారు. ఆర్టీసీ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ పని చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/గణపురం :** మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ప్రక్రియను ఆదివారం వరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గణపురం మండలం గ్రామపంచాయతీ పరిదిలోని ఇరిగేషన్ కాలనీలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 11472 ఇళ్ళు సర్వే చేయాల్సి ఉందని, ఇప్పటిబ్బరకు 9012 ఇళ్ళు సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, మిగిలిన 2460 ఇళ్లు సర్వే ప్రక్రియ నిష్పక్షపాతంగా, పకడ్బందీగా పూర్తి చేసి మిషన్ భగీరథ పోర్టల్ లో ఆదివారం వరకు అప్లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గణపురం ఎంపిడిఓ భాస్కర్,పంచాయతీ కార్యదర్శి విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రత పరికరాల పంపిణీ



**ప్రజాపక్షం/టేకుమట్ల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయితీ అధికారుల సూచనల మేరకు టేరకు గ్రామ పంచాయితీ సిబ్బందికి సేఫ్టి టూల్స్(భద్రతా పరికరాలు) అప్రన్స్, గోవ్స్, పారలు, పంజాలు, సంతూర్, సర్ఫ్ ఎక్సెల్ సబ్బులు, మాస్కులు మొదలైనవి ఎంపిఒ సురేష్,ఎంపిటిసి ఆది సునిత రఘు సమక్షంలో అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిఒ సురేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పని తో పాటు సిబ్బంది భద్రత కూడా ముఖ్యం అని అన్నారు. పంచాయితీ కార్యదర్శి అడగాని సాంబశివుడు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి వారంలో పారిశుద్య పనులు నిర్వహిస్తున్న సిబ్బందికి సబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పోటీలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆధ్వర్యంలో హకీంపేట్,కరీంనగర్,ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి రగుపతి వుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.4 వ తరగతిలో ప్రవేశాలకు మండల స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించి జిల్లా రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు.8,9 సంవత్సరాల విద్యార్థులను మాత్రమే ఎంపికకు అర్హులుగా పరిగణిస్తారని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు దరాఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకోవడానిక రెండుఫోటోలు,మూడవ తరగతి ప్రోగ్రేస్,ఆధార్ కార్డు,కమ్యేనిటీ సర్టిఫికెట్,తో ఈ నెల 25 వరకు మండలకేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# గణపురం మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికలో కుదరని ఏకాభిప్రాయం

### 9 మంది డైరెక్టర్ సభ్యులు ఉన్న చైర్మన్ ఎన్నిక వాయిదా వేసిన డిసిఒ

### మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికల్లో రాజకీయా డైలామా..

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికల్లో అనిశ్చితి ఏర్పడి వాయిదా పడ్డాయి. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో చైర్మన్ ఎన్నిక నిర్వహించేందుకు జిల్లా డిసిఒ శైలజ హాజరయ్యారు.డిసిఓ శైలజ ఆధ్వర్యంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. మధ్యాహ్నం 12 గంటలకు మత్స్యసంఘం తొమ్మిది మంది డైరెక్టర్లు చైర్మన్ ఎన్నికకు హాజరయ్యారు. ఆ తర్వాత ఎన్నిక కోసం నామినేషన్ వేయాలని డిసిఓ సూచించింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బుద్ధారం గ్రామానికి చెందిన మల్లవేణి ఉప్పలయ్యను చైర్మన్ చేయాలని ప్రతిపాదన చేయడం జరిగింది. దీంతో ఎన్నికలలో పాల్గొన్న



మిగతా డైరెక్టర్లు అందరు ఒక్క సారిగా ఉప్పలయ్యను చైర్మన్ గా వద్దంటూ వ్యతిరేకించారు. దీంతోచైర్మన్ ఎన్నిక రసాభాసగా మారి నామినేషన్లను ఆపారు.ఈ క్రమంలో అక్కడే తిష్ట వేసిన కొంతమంది రాజకీయ నాయకులు చైర్మన్ ఎన్నికలో జోక్యం చేసుకొవడం జరిగింది. దీంతో సుమారు రెండు గంటల పాటు చైర్మన్ ఎన్నిక డైలమాలో పడింది.చైర్మన్ ఎన్నికల పాల్గొన్న డైరెక్టర్లకు సంబంధిత రాజకీయ నాయకులు పదేపదే ఫోన్లు చేయడం వారిని బయటికి పిలిచి మాట్లాడమంటివి చేయడం వలన కథ అడ్డంగా నిలిచింది?

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/మల్హర్ :** తెలంగాణ ఉద్యమ కారులకు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫేస్టో కమిటీ చైర్మన్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులు వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారులు శుక్రవారం మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు కు వినతిని అందజేసి తమ డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపిపి కి విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ఉద్యమ కారునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని జార్ఖండ్ తరహాలో ఉద్యమకారుకు పెన్షన్, బస్సు, ట్రైన్ హెల్త్ కార్డులు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభు



త్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షు బోయిని రాజయ్య యాదవ్, మల్హర్ రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, ఉద్యమ కారులు జునగరి పద్మ, కోండ్ర సారయ్య, షేక్ చాంద్ పాషా, కోట నవీన్, బండారి శంకరయ్య, ఆకుల సదానందం, ఆకుల రాజేశం గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో జర్నలిస్టు యూనియన్ సమావేశం శుక్రవారం జరిగింది. మండలంలోని రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమదేవరపల్లి జర్నలిస్టు యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా మాడుగుల సంతోష్ కుమార్, అధ్యక్షులు మాట్ల హరికుమార్, ప్రధాన కార్యదర్శి మాడుగుల రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొల్లంపెల్లి చరణ్ రాజ్, కోశాధికారి కనకం వెంకటేష్, గౌరవ సలహదారు ఎంఎస్



షరీఫ్, సహయ కార్యదర్శి కడారి బాబు, మీడియా కన్వీనర్ నాగిళ్ల రజినీకాంత్, కార్య నిర్వహక సభ్యుల అల్లకొండ వెంకటేశ్వర్లు, గౌడ చంద్రబాబు, బొల్లంపల్లి రాజు, గొర్రె కుమారస్వామి, బుగ్గ సుధీర్, ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హరికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరలోనే కొత్త పాలసీ తీసుకువస్తుందని, కొత్త పాలసీతో వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు.

# బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కమలాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ పేద విద్యార్థులు, పేద బ్రాహ్మణుల కోసం ప్రారంభించిన వివేకానంద స్కీం ద్వారా ఇతర దేశాలలో ఉన్నత విద్య కోసం వెళ్ళిన వారి కోసం మంజూరు చేసిన ఋణాలను అలాగే పేద బ్రాహ్మణుల వ్యాపారనిమిత్తం మంజూరు చేసిన ఋణాలను వెంటనే విడుదల చేసి బ్రాహ్మణ సమస్యలు తీర్చి పరిష్కరించాలని వరంగల్ పశ్చిమ నియోజక



వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ని కలిసి చిరు సన్మానం చేసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉదయ మర్రి కృష్ణమూర్తి, టిబిఎస్ఎస్ఎస్ గ్రేటర్ వరంగల్ కోశాధికారి హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ విష్ణుదాస్ వంశీధర్ రావు పాల్గొన్నారు. ఇరువురు శాసనసభ్యులు సిఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

## జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మెదక్ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయం శిథిలావ్యవస్థలో ఉండడంతో గ్రామానికి చెందిన ఓ యజమాని స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. ఆర్ అండ్ బి ఈ ఈ తో మాట్లాడి త్వరీతగతిన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ సురేష్ కుమార్ కు ఆదేశించారు. ఇంటి నిర్మాణం కొరకై ఇసుక అవసరం ఉన్నవారు తహసిల్దార్ కార్యాలయంలో అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, రవి, సత్యనారాయణ రెడ్డి మహేందర్ నసిరుద్దీన్ మోహన్ రెడ్డి వెంకట్ గౌడ్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి, ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్యులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఇటీవల నూతనంగా ఎన్నికైన వరంగల్ లోక్‌సభ సభ్యురాలు



కడియం కావ్యను, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, వైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రేవూరి రమేష్, బోనగిరి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్‌కు మార్చిన బరోడా బ్యాంక్‌ను తిరిగి జఫర్‌గడ్‌కు వచ్చే విధంగా ఎంపీ చొరవ చూపాలని కోరామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎంపీ, ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అంచూరి యుగంధర్, రేవూరి రమేష్, గందె సీతారాములు, చిట్టిమిల్లి కృష్ణమూర్తి, బోనగిరి శ్రవణ్, దాంశెట్టి రామన్న, సంతోష్, గందె సోమన్న, దొడ్డ రమేష్, రేవూరి శ్రీనివాస్, పాలకుర్తి రాజన్న, హరిశంకర్, మురళి, శ్రీధర్, శ్రీనివాస్, పూర్ణచందర్, వెంకన్న, అనిల్, దొడ్డ రమేష్,పాల్గొన్నారు.

# ఎఐఎఫ్ స్కీమును రైతులు సద్వినియోగపరుచుకోవాలి

## ఎపిజివిబి మేనేజర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పుల మండల పరిధిలోని రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రికల్చర్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్స్ పథకమును రైతులు విని



యోగించుకోవాలని ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన మూల మహేష్ ఈ పథకాన్ని వినియోగించుకున్నారని ఈ పథకం ద్వారా రైతులు తక్కువ వడ్డీతో వ్యవసాయ ఇంజన్లు పనిముట్లు తొమ్మిది శాతం వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని ఎలాంటి మార్టిగేజి లేకుండా ఇంటి లోను ఇవ్వడం జరుగుతుందన్నారు. 9శాతం శాతం వడ్డీలో రైతుకు తిరిగి మూడు శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కెసనత్, సీహెచ్ నరేందర్, బ్యాంకు ఉద్యోగులు, పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసి గుడంబాను ధ్వంసం చేసి ఐదుగురు పై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్, గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. వివరాల ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు పోలీసులు కలిసి గణపురం మండలంలోని బసవరాజు పల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గుడుంబా స్థావరాల పై దాడి చేసి 20 లీటర్ల గుడుంబా సీజ్ చేసినట్లు తెలిపారు. 600 లీటర్ల బెల్లం పానకం పారబోసినట్లు తెలిపారు. 5 గురు వ్యక్తులపై 3 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై పి లింగా గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కాటారం :** మండలంలోని కొత్తపల్లి తండాలో శుక్రవారం కాటారం డిఎస్పిరామ్మోహన్ రెడ్డి,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లింగ చారి ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు.దాడుల్లో పది లీటర్ల గడుంబా 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు డిఎస్పి రామ్మోహన్ రావు తెలిపారు.దీంతో పాటు 10 కేసీల బెల్లం,5 కేజీల పటిక సీజ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడుంబ వలన ప్రాణానికి ముప్పు ఉందని నిషేధిత పదార్థాలు ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రావు,ఎక్సైజ్ సిఐ కిష్టయ్య,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఒత్తిడిని జయించడానికి యోగా అవసరమని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్‌లో ఆయుష్, వైద్యఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా వేడుకలలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆయుష్ విభాగం డాక్టర్ తనూజా రాణి, డిపిఆర్వో శ్రీనివాస్, డిఆర్డీఓ నరేష్, ఉప వైద్యాధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** సుప్రీంకోర్టు, హైకోర్టు ఆఫ్ తెలంగాణ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు ఎస్‌వివి సూర్య చంద్రకళలు పాల్గొని మాట్లాడుతూ రోజు యోగ చేయడం వలన మన ఆయుష్షును పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టి కన్నయ్యలాల్, కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు డి రామ్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ములుగు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం వినయ్‌కుమార్, జనరల్ సెక్రటరీ కె సునీల్‌కుమార్, బి శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** యోగాతోనే మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల పంచాయతీ అధికారి సి. చేతన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని అక్కంపేట జిల్లా పరిషత్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హసన్‌పర్తి మండలంలోని ఆర్బిట్ హైస్కూల్‌లో యోగా దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో యోగ డేను ఘనంగా నిర్వహించారు. యోగా ట్రైనర్‌గా ఎన్‌ఎస్‌ఎస్ పీవో డాక్టర్ మహేందర్ విద్యార్థులు చేయగల ఆసనాలను క్రమ పద్ధతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జానీ నాయక్, ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని వివేకానంద పార్కులో ఉచిత ధ్యాన జ్ఞాన, యోగ శిక్షణ కార్యక్రమాలను విశ్వగురువు పత్రీజీ గురువు, యోగ గురువు ఒద్ది మల్లేశ్వర్‌ల ఆశీస్సులతో ధ్యాన మాస్టర వంగ రాజు, యోగ మాస్టర్ ఒద్ది ఆంజనేయులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూరి మల్లేశం, ఏదునూరి నాగరాజు, పల్లపు కార్తిక్, తుమ్మల రాము, జగదీశ్వరి, లవకుమార్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల బీజేపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు గ్రౌండ్‌లో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు దుంపల సంపత్, యోగా గురువు రాజు, సోమేశ్వర్, మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, యాదగిరి,పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, కదుదల నిరంజన్, పబ్బు సంతోష్, రాజు, అమరేందర్, రవి, శ్రవణ్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రపంచ యోగా డే సందర్భంగా హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె సందీప, బార్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి, కె శ్రీనివాస్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిక్షపతి, డిఫెన్స్ చీఫ్ ఎం రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిజెపి వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట రూరల్ మండల కేంద్రం ఇల్లంద గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి, యోగ శిక్షకులు జోగుల ఎల్ల స్వామి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, అను మాస ప్రేమ్ ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు పెద్దగోని కవిరాజు గ్రామ పెద్దలు అదుపరాజు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సట్ల బిక్షపతి భూత్ అధ్యక్షులు దూదయ్య శ్రీనివాస్ తదితర పెద్దలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య ఫంక్షన్‌హాల్ గ్రౌండ్‌లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో యోగా శిబిరం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి యోగ మాస్టర్ యార్లగడ్డ అరుణ విచ్చేసి 108 రకాల యోగాసనాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మెరబోయిన బిక్షం, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకిరెడ్డి రమాదేవి, పాక సమ్మయ్య, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మద్దినేని శ్రీనివాస్, అజ్మీర లలిత, తదితరులు ఆసనాలు వేశారు.




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతం నందు గల కివి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని యోగసనాలు వేస్తూ యోగా యొక్క ప్రాముఖ్యతను, నిత్య జీవితంలో యోగా వలన కలిగే లాభాలను ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి వివరించగా వారు తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, యోగా టీచర్ రవితేజ, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / నర్సంపేట :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని కేవీఆర్ కాన్సెప్ట్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపి వరంగల్ జిల్లా కన్వీనర్ గుజ్జుల దేవేందర్ మాట్లాడుతూ యోగా అంటే వ్యాయామ సాధనల సమాహారాల అధ్యాత్మిక రూపమని, ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగమన్నారు. ఈకార్యక్రమంలో శశికుమార్, గణేష్, రాజ్‌కుమార్, దీపక్, పాఠశాల పిఈటి లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**ఇటుకాలపల్లిలో...**

నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పోతరాజు రమాదేవి యోగా వేడుకలను శుక్రవారం ప్రారంభించారు. పాఠశాల పిడి దొంతి శ్రీలత యోగా కార్యక్రమ నిర్వాహణ లో ప్రార్థన సమయం యందు పిల్లలచే యోగా ఆసనాలు చేయించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గూడూరు కిరణ్, రవీందర్, నాజ్ ఫాతిమా, సుధాకర్, బొచ్చు రఘుపతి, అనంతుల ప్రభాకర్, కల్పనదేవి, డేనియల్ పాల్, ప్రతాప్, వెంకటయ్య, ఆండాలు, అరుణ, చందన తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** యోగాతో మానసిక ఒత్తిడి ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవిపేట అమరావతి విద్యాలయంలో విద్యార్థులచే ఉదయం యోగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మూల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత, ఉపాధ్యాయులు జెరిపోతుల కిరణ్, వైనాల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొడిపల్లి :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపుమేరకు శుక్రవారం రోజున వెల్మకన్న గ్రామంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఖాజిపేట రాజేందర్, సత్యా గ్రూప్ చైర్మన్ సతీష్ ప్రజాపతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేశం, గోవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాపన్నపేట :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత రకరకాల యోగాసనాలు చేయించారు, అనంతరం యోగా వలన కలిగే లాభాల గురించి క్షుణ్ణంగా వివరించారు. యోగ వలన ఆరోగ్యం, తెలివితేటలు పెంచుకోవడం రోగాలకు దూరంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, అంజాగౌడ్, మంగ నరసింహులు, చేన్నమ్మోల కిషన్, యాదయ్య, అనిల్, రియాజ్,నింగప్ప, కృష్ణ, భట్టు

## మృతి చెందిన కుటుంబానికి రూ. 21 లక్షల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/పటాన్చెరు :** పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రూ. 21 లక్షల ఆర్థిక సహాయం చేయాలని బొల్లారం బిజెపి టౌన్ అధ్యక్షుడు కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు. బొల్లారం పారిశ్రామికవాడలోని స్నేహ లిఫ్టు పరిశ్రమలో కార్మికుడుగా పనిచేస్తున్న తేజేశ్వరావు ప్రమాదవశాత్తు మృతి చెందారు. పరిశ్రమ యాజమాన్యం బాధితులకు ఐదు లక్షలు రూపాయాలు నష్టపరిహారం ఇస్తానని చెప్పడంతో బాధితులు ఆనంద కృష్ణరెడికి తెలపడంతో ఆయన పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి 21 లక్ష రూపాయలను నష్ట పరిహారం ఇచ్చేందుకు పరిశ్రమ యాజమాన్యం అంగీకరించింది. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బతుకు తెరువు కోసం పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు తాను ఏ కష్టం వచ్చినా వారిని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

## కొత్త రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/సదాశివపేట :** తెలంగాణ ప్రజాశక్తి పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి జిల్లాకు చెందిన సయ్యద్ రషీద్ ను తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణా వ్యాప్తంగా గత పది సంవత్సరాల నుంచి దాదాపు పదకొండు లక్షల మందికి రేషన్ కార్డులు ఇంకా మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి స్కీమ్ కి రేషన్ కార్డులు తప్పనిసరి అవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురువుతున్నారు. రేషన్ కార్డులు లేని వారు చాలా మంది బ్యాంకులలో రైతు ఋణాలు తీసుకున్నారు. వారంతా తీసుకున్న ఋణం మాఫీ అవుతుందా లేదా అనే ఆందోళనకు గురి అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి పక్షాన ఆలోచన చేసి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. లేదంటే ప్రత్యామ్నాయంగా రేషన్ కార్డుల షరతును విరమించుకోవాలని ఆయన అన్నారు. లేనిచో అతి త్వరలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ ఆధ్వర్యంలోఅసెంబ్లి ముట్టడి కార్యక్రమం చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు సయ్యద్ రషీద్ మాట్లాడుతూ నన్ను మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర దొడ్ల వెంకట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాలి పటేల్, వీరేష్, పవన్, జగదీష్, దనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కెరటం జయశంకర్

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కెరటం ఆచార్య జయశంకర్ సార్ అని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు తుది శ్వాస వరకు పోరాడిన తొలి ఉద్యమ జ్యోతి, తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసినటువంటి మహనీయులు జయశంకర్ సారు అని, తెలంగాణ రాష్ట్ర మూడు కోట్ల మంది గొంతుకలను ఏకం చేసి స్వరాష్ట్రాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల, పట్టణ కార్యదర్శులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, నాయకులు పెదగాని సోమయ్య, అచ్చిరెడ్డి, విజయ్‌పాల్ రెడ్డి, మేరుగు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్ణయంతో ఆగమవుతున్న 37 మంది ఉద్యోగులు

ప్రజాపక్షం/నెక్కొండ : గత ప్రభుత్వం ఓట్ల కోసమే ఆగ మేఘాల మీద ఎన్నికలకు ముందు మండల తహసీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న విఆర్‌ఏలకు పదోన్నతి కల్పించారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ముగ్గురికి నేటి వరకు పోస్టింగ్ ఇవ్వలేదు. విఆర్‌ఏగా కూడా వారికి అర్హత లేకుండా పోయింది. పదోన్నతి జాబితాలో ముగ్గురు పేర్లున్నాయి. ఇటు విఆర్‌ఏలుగా కాకుండా అటు పదోన్నతి పొందిన ఉద్యోగం రాక వారి పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉంది. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నెక్కొండ మండల తహసీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న విఆర్‌ఏలకు నాటి ప్రభుత్వం కల్పించిన పదోన్నతులలో మండల తహసీల్దారు కార్యాలయం నుండి 35 మందికి పదోన్నతులతో వివిధ శాఖల్లోకి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే 35 మంది వివిధ శాఖల్లో వారికి పని కల్పించారు. కొత్త శాఖలో కొత్త పనుల్లో చేరిపోయారు. ఈ క్రమంలో కొందరు జిల్లాలను దాటి వెళ్ళిపోయారు. ముగ్గురికి మాత్రం నేటికి ఏ



శాఖలోనూ పని కల్పించలేదు. ఈ ముగ్గురు నాగారం, చంద్రుగొండ, సీతారాంపురం గ్రామాలకు చెందిన విఆర్‌ఏలు. పని మాత్రం నిత్యం తహసీల్దారు కార్యాలయంలో చేస్తూనే ఉన్నారు. తమతో మొన్నటి వరకు విఆర్‌ఏలుగా పనిచేస్తున్న కొందరు ఇదే కార్యాలయంలో తమ ముందు పదోన్నతి పొంది పనులు చేస్తున్నారు. పది నెలలుగా వేతనాలు ప్రభుత్వం ఇవ్వట్లేదు. టెక్నికల్‌గా విఆర్‌ఏలుగా గుర్తించి కార్యాలయ సిబ్బంది వేతనాలు ఇవ్వలేక పోతున్నారు. పదోన్నతి పొందిన ఏ శాఖలో పనిచేస్తున్నారో అని వేతనాలు ఇవ్వలేకపోతున్న ఉన్నతాధికారులు. దీనితో వేరసి ఈ కుటుంబాలు పది నెలలుగా వేతనాలు రాక ప్రయివేట్ అప్పులు తెచ్చి కుటుంబ ఖర్చులను వెల్లదీస్తూ దీనావస్థలో ఉన్నారు. ఇలా జిల్లాలో 37 మంది ఇంకా వారికి ఏ శాఖలో పోస్టింగ్ రాక అలాగే ఉండిపోయారు. ఆగస్టు 2022లో పదోన్నతులు కల్పించిన నాటి ప్రభుత్వం ఇదిలా ఉండగా వారసత్వం పనులు చేస్తున్న వారు నెక్కొండ తహసీల్దారు కార్యాలయంలో 9 మంది ఇంకా విఆర్‌ఏలుగానే కొనసాగుతున్నారు. వీరికి మాత్రం విఆర్‌ఏ వేతనాలు రూ.11500 ప్రతి నెల ప్రభుత్వం చెల్లిస్తుంది. మండలంలో 9 మంది నెక్కొండ పట్టణంలో నలుగురు, నాగారం ఒకటి, పెద్ద కొరుపోలు ఒకటి, సూరిపల్లి ఒకటి, ముదిగొండ ఒకటి, దీక్షకుంట ఒకటి వీరు కూడా పదోన్నతులకు అర్హత పొంది ఉన్నారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి సర్కార్ ఏం చర్యలు తీసుకుంటుందో ఎక్కడ మాకు ఏ శాఖలో అవకాశం కల్పిస్తారో అంటు ఎదురు చూస్తున్న పదోన్నతి పొందిన పూర్వపు ముగ్గురు విఆర్‌ఏలు నూతన ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న జిల్లాలోని 37 మంది సిబ్బంది పదోన్నతి పొందారు.

## జిల్లా కలెక్టర్, ఎస్‌పిని కలసిన జ్వాలా ట్రస్ట్



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ ఎస్ జిల్లా ఎస్ పి శబరీష్ ని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ దివాకర్ కి ట్రస్ట్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మంగపేట బస్టాండ్ గురించి మరియు పబ్లిక్ టాయిలెట్స్ గురించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు కొలగట్ల నరేష్ రెడ్డి, ఇక రాజేష్, కార్యవర్గ సభ్యులు కొండపర్తి బన్నీ గోలి నరేష్ పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల, అధికారుల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే చింతాప్రభాకర్

ప్రజాపక్షం/కంది : అటు అధికారులు ,ఇటు ప్రజాప్రతినిదుల సమిష్టి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం కంది మండల పరిషత్ కార్యాలయంలో చివరి సర్వసభ్య సమావేశాన్ని ఎ ంపీపీ సరళా పుల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క ప్రజాప్రతినిదులు తమ సంపూర్ణ సహకారాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో అభివృద్ధి మరింత జరిగేలా అధికారులతో సమన్వయంగా పని చేసుకుని ముందుకు పోవాలని పిలుపు నిచ్చారు. డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య శాఖ సిబ్బందికి చింతా ప్రభాకర్ సూచించారు. అనంతరం సమావేశానికి విచ్చేసిన ఎంపీటీసీలు ఇతర సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ ,కంది తహసీల్దార్ విజయలక్ష్మి తో పాటు ఇతర ఎంపీటీసీలు ,అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే గజ్వేల్ అభివృద్ధి

ప్రజాపక్షం/గజ్వేల్ : బిఆర్‌ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించి ఓడించినప్పటికి ఆ పార్టీ నేతలకు అహంకారం తగ్గలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ పార్టీ రాష్ట్ర నేత ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రజ్ఞాపూర్ లో మాట్లాడారు. రూ వందల కోట్లతో గజ్వేల్ అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడ పనులు పూర్తి పనులు జరగలేదని స్పష్టం చేశారు. కేవలం కమిషన్ల కోసమే పనులు చేపట్టగా, ఇక్కడి బిఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. గజ్వేల్ నుండి కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. కొందరు బిఆర్‌ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారని, ప్రజలపై నిజంగా ప్రేమ ఉంటే ఏడాది కాలంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు పంపిణీ చేయలేదని నిలదీశారు. తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క పరిశ్రమ నెలకొల్పలేదని, కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఏ ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని చెప్పారు. గత కాంగ్రెస్ పాలనలో మాజీ మంత్రి గీతారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిల కృషితో గజ్వేల్ అభివృద్ధి జరిగిందని, అయితే అభివృద్ధి పేరిట గత ప్రభుత్వ నిర్మాణాలను కుల్చివేసినట్లు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చూసి ఓర్వలేక బిఆర్‌ఎస్ నేతలు విమర్శిస్తుండగా, గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నట్లు వివరించారు.

## ప్రతి నాల్గొవ శనివారం గ్రీవెన్స్

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : వరంగల్ జిల్లాలోని దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రతి నెల నాల్గొవ శనివారం గ్రీవెన్స్ వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగులు, వృద్ధులు ఏమైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్‌లో అర్జీలు చేసేకుంటే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/వాజేడు : రాబోయే సీజన్‌లో వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఐటిడిఏ



డిప్యూటీ డిఎంహెచ్ఓ కోరం క్రాంతికుమార్ సూచించారు. వాజేడు మండలం దూలపురం గ్రామ పంచాయతీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం, మలేరియా నిర్ధారణ పరీక్షలు, హౌస్ టూ హౌస్ సర్వే చేసి వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం, శుక్రవారం ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని వైద్య సిబ్బందికి, జిపి సిబ్బందికి తెలిపారు. అలాగే వాటర్ ట్యాంక్ వారానికి ఒకసారి శుభ్రం చేయాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్, సబ్ యూనిట్ అధికారి వాసం నరసింహారావు, హెల్త్ సూపర్‌వైజర్ ఖలీల్, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ శిరీష, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమ మట్టి నిల్వలకు బహిరంగ వేలం

ప్రజాపక్షం/శివ్వంపేట :మండలంలోని కొత్తపేట గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డంప్ చేసిన మట్టి నిల్వలను వేలం నిర్వహిస్తామని తహసీల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. శుక్రవారం కొత్తపేట ఎల్లమ్మ ఆలయం సమీపంలోని ఒక కోళ్ల ఫారం పక్కన రెడ్యాగాని గుడ్డం తొవ్వల అక్రమంగా డంప్ చేసిన మట్టి నిల్వలను ఉప తహసీల్దార్ షఫీయొద్దిన్ తో కలిసి ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ అక్రమ మట్టి రవాణాపై తప్పకుండ కొరడా ఝులిపిస్తున్నమన్నారు. కొత్తపేట శివారులో డంప్ చేసిన మట్టి నిల్వల విషయం ఉన్నతాధికారులకు నివేదికలను అందిస్తామని, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెండు రోజులలో బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడితే సంబంధిత ట్రాక్టర్లు, జేసీబీలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండలంలోని గొల్లపల్లి, తిగుల్ గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రజక కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల రజక సంఘం నాయకులు మృతులు రోషిని రామస్వామి, రాచమల్ల బాలయ్య కుటుంబ సభ్యులను రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శ్రీనివాస్, బాల్‌నర్సయ్య, నర్సింలు, రమేష్, తిరుపతి, గణేష్, కుమార్, భిక్షపతి, శ్రీకాంత్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్‌ఫామ్ సాగు ప్రోత్సహక నిధులు విడుదల

మెదక్ జిల్లాలో 78 మంది రైతులకు లబ్ధి

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహక నిధులను విడుదల చేసింది. 2022 సంవత్సరం నుంచి 2024 వరకు పెండింగులో ఉన్న ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహక నిధులను ప్రభుత్వం విడుదల చేశారు. మెదక్ జిల్లాలో 16 మండలాల్లో వెల్దుర్తి, రామయంపేట్, నిజాంపేట్, తూప్రాన్, మనోహరాబాద్, పాపన్నపేట్, చిలప్ చేడ్ తో పాటు ఇతర మండలాల్లో 78 మంది రైతులు 336 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రిప్, బిందు, తుంపర సేద్యంతో 243 ఎకరాల్లో రైతులు ఆరుతడి, కూరగాయలు, ఇతరత్రా పంటలు సాగు చేస్తున్నారు. ఆయిల్ పామ్, ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సహక నిధులను అందించి ప్రోత్సహిస్తుంది. 20222024 సంవత్సరాల ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి, డ్రిప్ పరికరాలకు సంబంధించి జిల్లాకు 1కోటి 4 లక్షల 75 వేల రూపాయల ప్రోత్సాహక నిధులను విడుదల చేసింది. డ్రిప్ పరికరాలు సంబంధించి 54 లక్షలు, ఆయిల్ పామ్ మొక్కలకు గాను 50 లక్షల రూపాయలను 78 మంది రైతుల ఖాతాల్లో ప్రోత్సహక నిధులు జమ చేయనున్నారు. జిల్లాలో ఆయిల్ పామ్, పండ్ల తోటల సాగు పెంచేందుకు ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపడ్తున్నారు.

**ఆయిల్ పామ్ సాగు చేస్తే అధిక లాభాలు : ఉద్యానవన శాఖ జిల్లా అధికారి నర్సయ్య**

రైతులు లాభదాయమైన పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలి. అందుకు అనువైన పంట ఆయిల్ పామ్, రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చు. రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహనిధులు అందిస్తుంది. ఒక్క ఎకర పొలంలో 57 ఆయిల్ పామ్ మొక్కలను పెంచేందుకు వీలుంటుంది. ఒక్కో మొక్క పెంచేందుకు 173 రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఒక్క ఎకరా పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలు పెంచితే సంవత్సరానికి 4200 రూపాయల ప్రోత్సాహం అందిస్తుంది. ఆయిల్ ఫామ్ సాగు చేసే విధానం, వచ్చే లాభాలు, ప్రభుత్వం అందించే సబ్సిడీ విధివిధానాలను రైతులకు అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నాం.

## లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా గోలి సంతోష్ గుప్త ఎన్నిక

ప్రజాపక్షం/గజ్వేల్ : సిద్దిపేట జిల్లా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా గజ్వేల్ పట్టణానికి చెందిన గోలి సంతోష్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తాను వివిధ రకాలుగా అందించిన సేవలకు గుర్తుగా ఈ పదవి దక్కినట్లు స్పష్టం చేశారు. లయన్స్ ఆశలు



వమ్ము చేయకుండా మరింత మెరుగైన సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. రీజియన్ చైర్మన్ గా పదవి రావడానికి సహకరించిన లయన్స్ క్లబ్ 320D డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపాటి, లయన్స్ క్లబ్ ఫాస్ట్ గవర్నర్ అమర్నాథ్, లయన్ రాంఫనిధర్ రావు, లయన్ ఉప్పల మెట్టయ్య, లయన్ పరమేశ్వర చారి, లయన్ రాధాకృష్ణ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ భవన్ కోసం కృషి చేస్తానని, జూలై రెండవ వారంలో ప్రజ్ఞాపూర్, భువనగిరి రోడ్డులో నిర్మించిన బస్సు షెల్టర్ ప్రారంభిస్తామని, సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని వివరించారు.